క్లుప్తంగా

డీఎస్సీ పరీక్షకు 8 మంది గైర్హాజరు



పెడన: మండల పరిధిలోని నందమూరు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో డీఎస్సీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజారమేష్, అడ్మిన్ పి.అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం సెషన్‌లో పరీక్ష లేద న్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు 180 మందికి గాను 172 మంది హాజ రయ్యారని, ఎనిమిది మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష జరి గిందని వారు పేర్కొన్నారు.

తాగునీరు సరఫరా



కోడూరు: మండలంలోని హంసలదీవి గ్రామా నికి మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆది వారం తాగునీటిని సరఫరా చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో 20 వేల లీటర్ల ట్యాంకర్ నీటిని గ్రామస్తులకు అందించారు. తీరప్రాంత గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివా రించేందుకు మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి కోడూరు, నాగాయలం క మండలాల ప్రజలకు ప్రతి రోజూ నీటిని అం దిస్తున్నారు.

కంటి ఆపరేషన్లకు 33 మంది ఎంపిక



చల్లపల్లి: స్థానిక వాసవీ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబి రంలో 33 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కంటి వైద్యులు బి.మోహనరావు శిబి రంలో మొత్తం 75 మందికి పరీక్షలు నిర్వహిం చారు. శిబిరం అనంతరం సీఎంఏ, నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వేముల హేమంత్, వరదా రేష్మంత్‌లను సన్మానించి అభినందిం చారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు, హేమంత్ తల్లిదండ్రులు, వేముల పాండురం గారావు, దీపిక, రేష్మంత్ తల్లిదండ్రులు వరదా హరిగోపాల్, నాగమణి పాల్గొన్నారు.

మేయర్ వెంకటేశ్వరమ్మకు పరామర్శ



కాజ(మొవ్వ): మొవ్వ మండలం కాజ గ్రామా నికి చెందిన మచిలీపట్నం మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తండ్రి యార్లగడ్డ లక్ష్మయ్య పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైఎ స్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామ య్య(నాని), పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కైలే అనిల్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, పేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, ఇంటూరి అభిషేక్, జ్యోగి సాంబరావు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో దెబ్బతింటున్న రహదారులు



తోట్లవల్లూరు: దమ్ము చక్రాలతో రహదారులు దెబ్బతింటున్నాయి. ఖరీఫ్ పనులు ఊపం దుకోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై ట్రాక్టర్లు దమ్ముచక్రాలతో యథే చ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. అసలే అధ్వానపు రోడ్లతో అవస్థలు పడుతున్న ప్రజ లకు దమ్ముచక్రాల ట్రాక్టర్లు మరిన్ని ఇబ్బంది లకు గురి చేస్తున్నాయి. తారురోడ్లు, అంతర్గత రోడ్లపై ట్రాక్టర్లు దమ్ముచక్రాలతో సంచరిస్తుం డటంతో ఆయా రోడ్లు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆర్అండ్‌బీ రహదారులు స్పందించి ప్రధాన రహదారులపై దమ్ముచ క్రాల ట్రాక్టర్ల రాకపోకలను నియంత్రించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన రోడ్లను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చినుకు రాలదు.. సాగు సాగదు



పెడన మండలం లంకలకలువగుంట ప్రాంతంలో నీరందక ఎండుతున్న వెదసాగులో వరి మొలకలు

- ఆయోమయంలో అన్నదాతలు
- వెద పంటను కాపాడుకునేందుకు శతవిధాలా యత్నాలు
- విత్తనాలు వేసేందుకు అదను కోసం మరి కొందరి ఎదురుచూపులు
- కాల్వలకు విడుదలకాని సాగునీరు

పెడన: తరుణం మించి పోతోంది. చినుకు రాలటం లేదు..సర్కారు సాగునీరు ఇవ్వటం లేదు.. సమయం దాటిపోతోంది.. పంట ఆలస్యమవుతోం ది.. ఇప్పటికే వెద వేసిన కొందరు పంటను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తు న్నారు. మరికొందరు ఇంకా విత్తనాలు వేసేందుకు అదను కోసం ఎదురుచూస్తున్నారు. రైతన్న పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ఆరుగాలం కష్టపడితేనే కాని పంట చేతికి రాని పరిస్థితిలో తొలకరి సమయంలోనే రైతన్న పడుతున్న బాధలు వర్ణనాతీతం. వర్షాలు ముమ్మరంగా పడుతాయని తెలిసి కొందరు విత్తనాలు వేసేశారు. బాగానే మొల కలు వచ్చాయి. తీరా మొలకలు వచ్చిన తరువాత వాటికి నీరందని దుస్థితి ఏర్పడింది. తొలకరి వానలు వచ్చిన తరువాత కాలువలు కూడా వచ్చే స్తాయనే ధీమాతో రైతన్న ముందుకు అడుగులు వేసి వెదసాగు చేపట్టారు. ఇప్పుడు నీరందకపోవ డంతో వెదసాగు ద్వారా వేసిన పంట కాస్తా దెబ్బ తింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అందుబాటులో ఉన్న నీటిని వినియోగిస్తూ పం టను కాపాడుకుంటున్నారు. ఆ పరిస్థితి లేని వారు వదిలేస్తుండటంతో ఆ పంట కాస్తా నీరందక ఎండి పోతోంది. మరికొందరు ట్యాంకర్ల ద్వారా మం చినీటిని పొలాలకు తరలిస్తూ పంటను కాపాడుకుం టున్నారు.

నియోజకవర్గంలో 60 వేలకు పైగా వరి సాగు

పెడన నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకుపైగా వరిసాగు అవుతుంది. ఖరీఫ్ సీజన్‌లో సాగు పెడన మండలంలో 23 వేలకు పైగా ఉంటే గూడూరులో 22 వేలు దాటింది. బంటుమిల్లి మండలంలో 13 వేల ఎకరాలకు పైగా సాగు అవుతుంటే కృత్తివెన్ను మండలంలో మాత్రం 5,200 ఎకరాల్లో మాత్రమే వరి సాగు అవుతుంది.

ఇప్పటికే 40 శాతం వెద సాగు

నియోజకవర్గంలో ఇప్పటికే 40 శాతం వరిసాగు చేపట్టారు. అత్యధికంగా రైతులు నారుమళ్లు వేయడం కంటే వెదసాగును ఆశ్రయిస్తూ ఖర్చును తగ్గించుకుంటూ వస్తున్నారు. ఈ పరిస్థితిలో సుమారు 70 శాతం నుంచి 85 శాతం మంది రైతులు వెదసాగును ఆశ్రయిస్తున్నారనేది వ్యవ సాయశాఖ గణంకాలు చెబుతున్నాయి. మిగతాశాతం నారుమళ్లు పోసి నాట్లు వేస్తారు. గతంలో ఈ సమయానికి నాట్లు ప్రారంభ దశలో ఉన్నాయి.

సాగునీరు విడుదల ఎప్పుడో..

కాలువల ద్వారా సాగునీరు ఎప్పుడు వదులుతా రో.. తెలియని పరిస్థితి. మరో పక్క కాలువలలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడు తొలగింపు పనులు చేస్తున్నారు. ఈ పరిస్థితిలతో కాలువలకు సాగునీరు ఎప్పుడు వదులుతారనే విషయమై స్పష్టత లేకుండా పోయింది.

నాలుగైదు రోజుల్లో..

ఈ విషయమై బంటుమిల్లి ఇరిగేషన్ సెక్షన్ ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగైదు రోజుల్లో సాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

నీరందక ఎండిపోతున్నాయి



నేను ఎప్పుడూ వెదసాగుతో పంటను పండిస్తా. ఈ దఫా కూడా వర్షాలు పడి నీరు అందుబాటులో ఉందని వెద సాగు వేశా. మొలకలు వచ్చాయి. ఇప్పుడు పంట పొలాలకు నీరందటం లేదు. ఏం చేయాలో పాలుపోవడం లేదు. కాలువల్లో సాగునీరు రావడం లేదు. వర్షాలు కూడా పొలాలు తడిచేలా కురు వడం లేదు. సాగునీరు విడుదల చేయాలి.

– పామర్తి బ్రహ్మయ్య, రైతు, నందిగామ, పెడన మండలం

సాగునీటి కోసం చూస్తున్నా



పొలం దున్ని సిద్ధంగా ఉంచుకున్నా. అదను కోసం ఎదురుచూస్తున్నా. ఇప్పటికే ఆలస్యమైంది. పూర్తి స్థాయిలో నీరందక జాప్యం జరుగుతోంది. తీరా విత్తనాలు వేసిన తరువాత నీరందక పోతే తీవ్రంగా నష్టపోతాం. సాగునీరు వచ్చిన తరువాతే విత్తనాలు వేయాలని నిర్ణ యించుకున్నా. వర్షాలు కూడా అంతంత మాత్రమే. కాలువల ద్వారానే నీరు పూర్తిస్థా యిలో రావాలి.

– అబ్బూరి సుబ్రమణ్యం, గుణ్ణాలపల్లి, పెడన



రెడ్డిపాలెం సమీపంలో ట్యాంకరు నీటితో పంటలను తడుపుతున్న దృశ్యం

సొంత ఊరికి గుర్తింపు తేవడం అభినందనీయం



హేమంత్‌తోపాటు తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎన్‌టీఆర్ కళాపరిషత్ సభ్యులు

చల్లపల్లి: ఒక వ్యక్తి విజయం సాధించినప్పుడు అత నితో పాటు అతని తల్లిదండ్రులకు, సొంత ఊరికి కూడా గుర్తింపు లభిస్తుందని, అలాంటి గుర్తింపును తీసుకువచ్చిన వేముల హేమంత్ అభినందనీయుడని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. వేముల హేమం త్ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ)లో జాతీయ స్థాయిలో 36వ ర్యాంకు సాధించి దేశ రాజధాని న్యూఢిల్లీలో ప్రశంసాపత్రం, పతకం సాధిం చిన విషయం తెలిసిందే. కానీ దీనిని పురస్కరిం చుకుని ఆదివారం స్థానిక ఎన్‌టీఆర్ పార్కులో ఎన్‌టీ ఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు, నంది అవార్డు గ్రహీత బోలెం రామారావు ఆధ్వర్యంలో హేమంత్, అతని తల్లిదండ్రులు పాండు రంగారావు, దీపికలను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఈవోపీఆ ర్డీ దాసి సీతారామరాజు, నూకల లక్ష్మయ్య, రావెళ్ళ ఉదయ్‌కుమార్, ఆర్ఎంపీ వైద్యుడు పేర్ని మధుసూ దనరావు, కైతేపల్లి దాస్, బుల్లా కిషోర్, ఉప్పల సాంబ శివరావు, అంబటి శంకరరావు, కోడూరు వెంకటేశ్వర రావు, ముమ్మనేని సన్ని, షణ్ముఖ శ్రీనివాస్ తదిత రులు వేముల హేమంత్‌ను అభినందించారు.

మధు సేవలు అభినందనీయం



మధు, లక్ష్మి దంపతులను సన్మానిస్తున్న కృత్తివెన్ను ఎంపీపీ గరుడప్రసాద్, తదితరులు

మచిలీపట్నంటౌన్: పంచాయతీరాజ్ శాఖలో గత 38 యేళ్లుగా వివిధ హోదాల్లో పని చేసిన పెను మత్స మధుసూదనరావు సేవలు మరువరానివని పలువురు వక్తలు పేర్కొన్నారు. కృత్తివెన్ను మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారిగా పని చేస్తున్న మధుసూదనరావు ఉద్యోగ విరమణ అభి నందన సభ ఆదివారం స్థానిక పెడన రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు పంచాయితీరాజ్ శాఖ అధికా రులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మధు అం దించిన సేవలను గుర్తు చేశారు. ఎప్పుడూ నవ్వుతూ స్నేహభావంతో వ్యవహరించే మధు ఎం తో మంది ఉద్యోగులకు పని నేర్పి మార్గదర్శకు లుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా మధు, లక్ష్మి దంపతులను కుటుంబ సభ్యులు, అతిథులు ఘనం గా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్. వెంకటేశ్వర రావు, జీజీహెచ్ డెప్యూటీ సూపరింటెండెంట్ జీ భానుమూర్తి, జిల్లా ఉపాధికల్పనాధికారి దేవరపల్లి విక్టర్‌బాబు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గోగినేనిపాలెం(ఘంటసాల): అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయుడు నాదెళ్ల బసవేశ్వరరావు అని ఎంఈవో-2 ఎండీ మోమిన్, పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని గోగినేనిపాలెంలో ఆచార్య ఎన్జీ రంగా జెడ్పీ హైస్కూల్లో ఫిజిక్స్ ఉపా ధ్యాయుడు నాదెళ్ల బసవేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా రిటైర్డ్ ఎంఈవో వేమూరి మురళీ కృష్ణ అధ్యక్షతన అభినందన సభ ఆదివారం నిర్వహిం చారు. బసవేశ్వరరావు, సునీత దంపతులను పలు మండలాల రిటైర్డ్ ఎంఈవోలు, ప్రధానోపాధ్యా యులు, రిటైర్డ్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, అతిథులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు అత్త లూరి గోపిచంద్, సర్పంచ్ కుంపటి సుశీల, ఎస్ఎం సీ చైర్మన్ కుంపటి జీవన్ కుమార్, అంతర్జాతీయ టెన్నిస్ కోచ్ ఎ.రత్నాకరరావు, రిటైర్డ్ ఎంఈవో పి.ప్రభాకరరావు, హెచ్ఎం కృష్ణకుమారి, శివకోటే శ్వరరావు, కమిటీ సభ్యులు ఎం.పిచ్చేశ్వరరావు, జి.సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు ఇలా.. పట్టించుకోకపోతే ఎలా?



మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా వద్ద డ్రెయిన్‌పై కోళ్ల వ్యర్థాలు పడేస్తున్న దృశ్యం



మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా ప్రాంతంలో పందుల స్వైరవిహారం

మచిలీపట్నంటౌన్: అధికార టీడీపీ నాయకుల అం డదండలు ఉంటే ఎలాంటి పని చేసినా కార్పొరేషన్ అధికారులు పట్టించుకోని పరిస్థితి నగరంలో నెల కొంది. దీనికి ఉదాహరణ నగరంలోని 22వ డివి జన్ మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా ముందున్న డ్రెయిన్‌పై జరుగుతున్న కోడి మాసం వ్యాపారాన్ని చెప్పవచ్చు. ఆ ప్రాంతానికి చెందిన టీడీపీ నాయ కుడి అండదండలతో ఓ కార్యకర్త ట్రావెలర్స్ బంగ్లా ముందున్న డ్రెయిన్‌పైనే కోడి మాంసం దుకాణం ఏర్పాటు చేసి, కోడి డ్రెసింగ్ పనులను అక్కడే నిర్వ హిస్తూ వ్యర్థాలను సైతం డ్రెయిన్‌లోనే పడేస్తు న్నాడు. దీంతో ఆ ప్రాంతంలో వ్యర్థాలు రోజుల తరుబడి నిల్వ ఉండి దుర్వాసన వస్తుండటంతో ఆ ప్రాంత ఎస్టీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారు. అదేమని అడిగితే దౌర్జన్యానికి దిగుతు న్నారని వారు వాపోతున్నారు. ఇటీవల ఆ డ్రెయి న్‌పై ఉన్న బడ్డీకొట్లన్నింటినీ అధికారులు తొలగిం చారు. అయితే కోడి మాంసం దుకాణం నిర్వాహ కుడు అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావటంతో కార్పొరేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహ రిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. కోడిమాసం దుకాణ నిర్వాహకుడు పందులను పెం చుతూ వాటిని ఊరిపైకి వదిలేస్తుండటంతో ఆవా సాల్లో తిరుగుతూ ఇబ్బంది కలిగిస్తున్నాయని వాపో తున్నారు. కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకో వాలని వారు కోరుతున్నారు.

కొండలమ్మకు మొక్కుబడుల చెల్లింపు



క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్ని ధిలో భక్తులు మొక్కుబడులను చెల్లించుకు న్నారు. ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలా డింది. పాల పొంగళ్లను పొంగించిన మహిళా భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనానికి క్యూలైనుల్లో భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


నూతన వస్త్రాల పంపిణీ



మచిలీపట్నంటౌన్: నగరంలోని ప్రధాన పార్క్ స్థలదాత మాకర్ల వెంకటస్వామి నాయుడు 76వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆది వెలమ సంఘం , పార్క్‌లోని వెంకటస్వామి నాయుడు విగ్రహ కమిటీ ప్రతినిధి పిల్లారిశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్క్‌లో పనిచేస్తున్న కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటస్వామి నాయుడు ఎంతో ఉదార స్వభావంతో దానధర్మాలు చేసి ఎంతో మందిని ఆదుకోవటం ఆదర్శనీయమన్నారు. నాడు ప్రజావసరాల కోసం ప్రధాన రోడ్డులో కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని ఇవ్వగా నేడు ప్రధాన పార్కుగా నగర ప్రజలు కుటుంబ సమేతంగా సేదదీరేందుకు ఎంతగానో ఉపయోగప డుతోందన్నారు. పార్కు సూపరింటెండెంట్ రంగబాబు, పిల్లారిశెట్టి సత్య నారాయణ, మాదిరెడ్డి అంజిబాబు, పరిమి పాండురంగ అప్పలస్వామి, మరకాని వాసు, మాదిరెడ్డి ఆంజనేయులు, మాదిరెడ్డి ఈశ్వర్, ఐనాల నాగ రమేష్, మాదిరెడ్డి కుసుమహర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. మాకర్ల వెంకట స్వామి నాయుడుకు జోహార్లు అర్పించారు.

స్థానిక ప్రజాప్రతినిధులపై 'కూటమి' కక్షసాధింపు

వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు

అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరికి నిరసనగా సోమవారం జిల్లా కలెక్ట ర్‌కు వినతి ప్రతం సమరి ్పంచనున్నట్లు వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ మద్దతు దారులు ఎక్కువగా ఉండటంతో ఏడాది నుంచి వారికి గౌరవ వేతనం ఇవ్వ కుండా కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆయా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనా రాయణ, పార్టీ నాయకులు కృష్ణారావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

మండవల్లి: స్థానిక శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద స్థానిక మురళీ బాలకృష్ణ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం చేసిన కోలాట ప్రదర్శన భక్తు లను ఆకట్టుకుంది. శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రుల పూజా మహోత్సవం లో భాగంగా గురువులు వీరాస్వామి, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలు, బాలలు కీర్తనలకు అనుగుణంగా కోలాట ప్రదర్శన చేశారు. ఆలయ పండితులు సీహెచ్ శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో ఆషాఢ సారె సమర్పణ



పైడమ్మ అమ్మవారికి ఆషాఢం సారెను సమర్పించిన భక్తులు

కోడూరు: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కోడూరు గంగాభవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారెను సమ ర్పించి భక్తిభావం చాటుకున్నారు. యర్రారెడ్డివారి పాలెం గ్రామస్తులు స్థానిక రామాలయం వద్ద నుం చి సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. డప్పువా యిద్యాలు, మేళతాళాల నడుమ సారెను భక్తులు ఆలయం చుట్టూ ఊరేగించారు. చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, వివిధ పండ్లతో పాటు నైవేద్యా లను అమ్మవారికి సమర్పించారు. ఆలయ ప్రధానా ర్చకుడు కొమ్మూరి శ్రీనివాసశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ఆషాఢ సారె విశిష్టతను వివ రించారు. గ్రామానికి చెందిన మహిళలు రహదారి పొడవునా కోలాట భజనలు చేస్తూ ఆకట్టుకున్నారు. అమ్మవారికి సంబంధించిన పాటలకు అనుగుణం గా నృత్యాలు చేశారు. గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్త కోట యుగంధరరావు ఏర్పాట్లను పర్యవే క్షించారు.

పైడమ్మ అమ్మవారికి..



గంగాభవానీ అమ్మవారికి ఆషాఢ సారెను తీసుకువస్తున్న భక్తులు

పెడన: పట్టణంలోని పైడమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు ఆషాఢం సారెను సమర్పిం చారు. పట్టణంలోని 15వ వార్డులో వినాయకుని ఆలయానికి చెందిన భక్తులు ఆషాఢ మాసం మొదటి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పుర వీధులలో ఊరేగింపుగా అమ్మవారి సారెను ఊరేగిస్తూ మేళతాళాలతో ఆలయానికి చేరుకున్నారు. పైడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారికి సారెను సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాటర్ కూలర్, వెండి వస్తువుల సమర్పణ



వాటర్ కూలర్

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్ర హ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో నిర్వహిం చే నిత్యాన్నదానశాలకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట వాస్తవ్యులు దారం శిరీష రూ.50 వేల విలువగల వాటర్ కూలర్, రాగి జగ్గులను బహూకరించారు. ఉదయం స్వామివారిని దర్శిం చుకున్న అనంతరం వీటిని ఆలయ అధికారి తిమ్మన రామకృష్ణకు అందజేశారు. ఆలయ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెండి నాగపడగ, వెండిపళ్లెం సమర్పణ



డీసీకి వెండి నాగపడగ, వెండిపళ్లెం అందజేస్తున్న దాత సుబ్బరత్నం తదితరులు

మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి విజయ వాడ వాస్తవ్యులు రావి సుబ్బరత్నం స్వామివారికి సుమారు రూ.30 వేలు విలువైన 250 గ్రాముల వెండి నాగపడగ, వెండిపళ్లెం స్వామివారికి కానుకగా అందజేశారు. ఉదయం స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ డెప్యూటీ కమిష నర్ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు వీటిని అంద జేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యా దలతో సత్కరించారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ గురుపూజోత్సవం



మాట్లాడుతున్న విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్

బంటుమిల్లి: దేశాన్ని సనాతన ధర్మ రక్షణ ద్వారా పరమవైభవ స్థితికి తీసుకువెళ్లడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని విజయవాడ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ పెదపాటి రవిబాబు అన్నారు. స్థానిక శ్రీ పద్మావ తి, గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవ రణలో ఆదివారం ఆర్ఎస్ఎస్ గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆషాఢ గురుపూర్ణిమను వ్యాస పూర్ణిమగా, గురు పూర్ణిమగా పిలుస్తారని, సం ఘం ఈ కార్యక్రమాలను జులై 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న క్రమంలో విజయదశమి నుంచి నిర్వహించే ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాల విజయవం తానికి భాగస్వాములు కావాలని ఆయన చెప్పారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న స్వయం సేవకులు గురుదక్షిణ సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహసంఘచాలక్ యల మంచిలి సాయేశ్వరరావు, బంటుమిల్లి ఖండ కార్యవాహ్ మాటూరి వెంకటరత్నం, బీజేపీ మం డల పార్టీ అధ్యక్షుడు జల్లూరి కిరణ్‌గుప్త, ప్రచా రప్రముఖ్ గంగాధర్ పలు గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.